## డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు

**-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల**

**వికారాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:**
డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు వచ్చినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ చాంబర్‌లో డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ, గత వారం నిర్వహించిన డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమంలో సైతం 13 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 3 సమస్యలు పూర్తిగా పరిష్కరించడం జరిగిందని వెల్లడించారు. మిగతావి కొన్ని ప్రాసెస్‌లో ఉండగా, మరికొన్ని నిధులతో కూడుకున్నవని తెలిపారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 13 ఫిర్యాదులు అందాయని, వాటిలో ప్రధానంగా డ్రైనేజ్ సమస్యలు, వీధి దీపాలు, వీధి కుక్కలపై ఫిర్యాదులు వచ్చాయని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# గాలి వాన బీభత్సవం

**-నెల రాలిన మామిడి...రైతులకు ఆపారనష్టం**

**నందిగామ మార్చి15,ప్రభాతవార్త :**
నందిగామ మండలంలో గురువారం ఈదురు గాలులతో కురిసన ఆకాల వర్షానికి కాయకూరల రైతులు,మామిడి తోటల పెంపకం దారులు ఆపారంగా నష్టపోయారు.భారీ ఈదురుగాలులకు మామిడి తోటల్లో మామిడి కాయలు నెలరాలాయి.మొదటి చిన్నపాటి గాలులతో ప్రారంభమైన వాన ఉగ్రరూపం దాల్చడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.మండలంలో మేకగూడ,మామిడిపల్లి,నందిగామ ,చేగూరు,నర్సప్పగూడ,తదితర గ్రామాల్లో ఉన్న పండ్ల తోటలకు ,కూరగాయ పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని మొరపెట్టుకుంటున్నారు.

## యాచారం మండలంలో వడగండ్ల వాన



దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**యాచారం, మార్చి 16 ప్రభాతవార్త**
మండలంలో గురువారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి అకాల వర్షంతో పాటు వడగండ్లు కురిశాయి. మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వడగండ్ల వర్షంతో గ్రామాలన్నీ అతలాకుతలం అయ్యాయి. వరి పొలాలు, పండ్ల తోటలు, కూరగాయలు తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. అక్కడక్కడా ఈదురుగాలులకు రేకుల షెడ్లు కూలిపోయాయి. కూరగాయల పంటలకు తీవ్ర నష్టం సంభవించిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడగండ్ల వర్షానికి పగిలిన రేకుల ఇళ్లను ఎంపీడీవో విజయలక్ష్మిమ, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కారింగి యాదయ్యలు పరిశీలించారు.

## మర్పల్లి మండలంలో

**మర్పల్లి మార్చి 16 ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలో గురువారం నాడు మధ్యాహ్నం భారీ డగండ్ల వర్షాం కురిసింది.ఇలాంటి వడగండ్లా వర్షం ఇప్పటి వరకు చూడలేదని గ్రామ ప్రజలు అంటున్నారు. తుఫాన్ వల్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించినట్లుగా ఉరుములు మెరుపులు,గాలులతో కూడిన వడగండ్లా వర్షం కురిసింది గ్రామంలోనిరోడ్లు ఇండ్లు వడగండ్లా తో కప్పుకుపోయి కాశ్మీర్ ను తలపించింది. మధ్యాహ్నం గంటపాటు వడగండ్ల వర్షం కురవడంతో తీవ్ర పంట నష్టం జరిగింది. చెతికి వచ్చిన మొక్కజోన్న,జోన్న పంటలు నేలకు వరిగాయి,ఉల్లీగడ్డ కూరగాయల పంటలు 90 శాతం ద్వాంసం ఆయిపోయాయి.మామిడి తోటలు కాయలు,ఆకులతో పాటు తుడిచిపెట్టుకుపోయాయి.మండలంలోని కోంశట్‌పల్లి.బూచన్‌పల్లి,పట్లూర్,కోత్లాపూర్ గ్రామల్లో వడగండ్ల వర్షా కారణంగా తీవ్ర పంట నష్టం జరిగింది. నష్టపోయిన రైతులను ప్రభుత్వ అదుకోవాలని పలువురు నాయకలు ప్రజలు,రైతులు కోరుతున్నారు.



వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో వడగండ్ల వర్షం కారణంగా ధ్వంసం ఆయిన టమాట పంట

# రైల్వే బ్రిడ్జీ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:**
హైదరాబాద్-తాండూరు మార్గంలోని వికారాబాద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో వస్తున్న సమస్యలు పరిష్కరిస్తూ రోడ్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. గురువారం రైల్వే ఓవర్ బ్రిడ్జీ రోడ్డు మార్గాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులకు గాను ఇప్పటికే రూ. 12 కోట్లు మంజూరు అయినప్పటికీ పనుల జాప్యంపై తెలుసుకు



రైల్వే ఓవర్ బ్రిడ్జీ రోడ్డు మార్గాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నేందుకు వీలుగా ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. పనులు చేపట్టేందుకు వీలుగా బ్రిడ్జికి సమీపంలో ఉన్న క్రిస్టియన్ సంస్థ ప్రతినిధులు, అక్కడ నివాసముంటున్న ప్రజలతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు, రవాణాకు ఇబ్బందికరంగా ఉన్న బ్రిడ్జి రోడ్డు పనులు చేపట్టేం దుకు వీలుగా కృషి చేయవలసిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి, తహ సీల్దార్ వాహిదా ఖాతున్, ఆర్అండ్‌బీ డీఈ శ్రీధర్ రెడ్డి,ఇంజనీ రింగ్ విభాగాల అధికారులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ ఈదమ్మ తల్లి కళ్యాణం



కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ప్రజా ప్రతినిధులు

**కడ్తాల్,మార్చి 16 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలంలో శ్రీ ఈదమ్మ తల్లి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి ఎమ్మెల్యే జపాల్‌యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ ఈదమ్మ తల్లి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగింది. కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుర్క కృష్ణయ్యయాదవ్, గూడూర్ లక్ష్మినరసింహారెడ్డి, తులసిరామ్‌నాయక్, మండల రైతుసమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, వినోద్‌కుమార్,నాయకులు గంప శ్రీనివాస్, రాజేందర్‌యాదవ్, చంద్రమౌళి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జగ్గంగూడ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**శామీర్‌పేట, మార్చి 16, ప్రభాతవార్త**
జగ్గంగూడ గ్రామాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన హరితహారం నర్సరీని, పల్లె ప్రకృతి వనం, బృహత్తర పల్లె ప్రకృతి వనంను, దంపింగ్‌యార్డును జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించి పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పరిశీలించి సంబంధిత అధికారులను పనితీరును అడిగి తెలుసుకున్నారు. అయితే మండల స్థాయిలో తీసుకున్న బృహత్తర పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు 10ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించటం జరిగిందని, దీనిలో 6ఎకరాల భూమిని అభివృద్ధి చేసి వాటిలో సుమారు 9వేల మొక్కలు నాటటం జరిగిందని అన్నారు. అయితే ఈ భూమి సౌడు భూమి కావటంతో మొక్కలు సరిగ్గా పెరగటం లేదని వివరించారు. దీనికి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య స్పందించి ఆ భూమిలో భూసార మట్టిని పరీక్ష నిమిత్తం వెంటనే ల్యాబ్‌కు పంపించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. బృహత్తర పల్లె ప్రకృతి వనంలో ఆ మొక్కలు నాటటానికి చర్యలు తీసుకున్నప్పటికీ భూమి సౌడుగ ఉండటం వల్ల మొక్కలు పెరగటం లేదని ఈ విషయంపై సంబంధిత అధికారులతో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిడిఓ కెఎల్ వత్సలదేవి, మండల ఎంపిఓ బి.రవి, ఇజిఎస్ సంబంధిత అధికారి సూర్య, పంచాయతీ కార్యదర్శి పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.



జగ్గంగూడ గ్రామంలో నర్సరీని సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న అధికారులు

## 2 కోట్ల రూపాయలతో దోబిఘాట్ నిర్మాణానికి కసరత్తు : చైర్మన్




దోబిఘాట్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ పోచారం మున్సిపల్ రజక సంఘం నాయకులు చైర్మన్ బి. కొండల్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలో రెండుకోట్ల రూపాయలతో రజక కులస్తులకు దోబీ ఘాట్ నిర్మాణ పనులకు కసరత్తు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. దోబి ఘాట్ నిర్మాణంపై రజక కులస్తులు చేసిన విజ్ఞప్తిపై చైర్మన్ కొండల్ రెడ్డి గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయల అంచనాతో పెద్ద ఎత్తున దోబి ఘాట్ నిర్మాణం చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ మేరకు రజక సంఘం నాయకులతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డులోని సర్వేనెంబర్లు 128 నుండి 132 వరకు గల లే అవుట్‌లోని దాదాపు 1200 వందల గజాల స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. తదుపరి కౌన్సిల్ సమావేశంలో దోబిఘాట్ ఏర్పాటుపై తీర్మానం చేసి అభివృద్ధి పనులు చేపడుతామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, ఏఈ. నరేశ్, నాయకులు ఎ. బాల్‌రెడ్డి రజక సంఘం నాయకులు మోహన్, నరేశ్, అంజయ్య, గుండుపల్లి శేఖర్, యాదయ్య, నర్సింహ, అశోక్, రవి, సంజీవ, ప్రేమ్‌కుమార్ మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పేదలు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర,మార్చి16,ప్రభాతవార్తః**
నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గోదుమకుంట గ్రామానికి చెందిన గుల్లని శ్రీ లేఖకి 60 వేల రూపాయలు,కౌడే క్రిష్ణకి 40 వేల రూపాయలు మంజూరు అయింది.గురువారం క్యాంపు కార్యాలయంలో చెక్కులను మంత్రి మల్లారెడ్డి లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు.సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు.అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్య సేవలను పొందుతున్నారని పేదలకు సీఎం సహాయం వరంలాంటిదన్నారు.ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని,పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని.పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.అనారోగ్యం కారణాలతో ఎవరైన ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చీర క్రిష్ణ కురుమ,నాయకులు చీర మహేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

## శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల యాజమాన్యంకు నోటీసులు జారీ

**-మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి**
**-సంజాయిషీని అనుసరించి తగు చర్యలు..?**
**-విద్యార్థి సంఘటన ఆలస్యంగా వెలుగు చూసిన వైనం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 16, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లాలోని కీసర మండలం చీర్యాల గ్రామ పరిధిలో ఉన్న శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలలో గత నెలలో జరిగిన విద్యార్థి సంఘటన విషయంపై యాజమాన్యంను సంజాయిషీ కోరుతూ రెండు నోటీసులు ఇవ్వటం జరిగిందని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. గురువారం ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. ఈ సంఘటన విషయం కూడ కొంత ఆలస్యంగ వెలుగులోకి రావటం కూడ చర్చనీయాంశంగ మారింది. అయితే కీసర మండలంలోని చీర్యాలలో ఉన్న ఆ పాఠశాల వార్షికోత్సవం గత ఫిబ్రవరి నెల 11వ తేదీన జరిగినట్లు, దీనిలో మాస్టర్ టి.హనివర్దన్‌రెడ్డి (6వతరగతి) అనే విద్యార్థి అగ్ని ప్రమాదానికి గురికావటం జరిగిందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఈ విషయంపై ఫిబ్రవరి 28వ తేదీన సమాచారం సంఘటన ఉద్దంతంను డిఇఓ దృష్టికి తీసుకరావటం జరిగిందన్నారు. వెంటనే స్పందించి ఆ స్కూల్ యాజమాన్యంకు వారి సంజాయిషీని కోరుతూ నోటీసులు కూడ ఇవ్వటం జరిగిందన్నారు. సంజాయిషీ పూర్వ పరాలు పరిశీలించిన తరువాత పాఠశాల యాజమాన్య నిర్లక్ష్య దోరణి అనుసరించి వారి పాఠశాల గుర్తింపును రద్దు చేయుటకు పై అధికారులకు నివేధిక పంపటం జరుగుతుందని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు.
..అయితే విద్యార్థి తల్లిదండ్రులు ఈ సంఘటన విషయంపై యాజమాన్యంతో మాట్లాడినట్లు చర్చలు ఓ కొలిక్కి రాకపోవటంతోనే ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తుంది. ఆ తరువాత డిఇఓకు, ఇతరులకు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై డిఇఓ స్పందించి ఇప్పటికే రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు, సంజాయిషీని కోరటంతో పాఠశాల యాజమాన్యం స్పందించాల్సిన అవసరం ఉంది.

## హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం: మధుసూదన్‌రెడ్డి

**యాచారం, మార్చి 16 ప్రభాతవార్త**
దేశంలో బిజెపి నాయకత్వంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీలో భాగంగా గురువారం గురువారం మండల కేంద్రంలో జీపు జాతను రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి జెండా ఊపి ప్రార ంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి ప్రభుత్వం రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తున్నాయని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోదీ వాగ్దానాలకు భిన్నంగా కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు పి. అంజయ్య, నాయకులు జగన్, జగదీష్, కవిత, ముసలయ్య, వెంకటేష్, తావునాయక్, భాషయ్య, ఐలయ్య, జంగయ్య, పుష్ప, కుర్మయ్య, సామేలు, నర్సింహ, శ్రీమన్నారాయణ, రాజశేఖర్, శారద, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అటెండెన్స్ యాప్ ఆధారంగానే జీతాలు : కలెక్టర్ నారాయణ రెడ్డి


**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రభుత్వ ఉద్యోగులందరికి ఈ మాసం జీతాలు అటెండెన్స్ యాప్ ఆధారంగానే అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ...క్షేత్రస్థాయి సిబ్బంది అందరికి ఈ నెల కచ్చితంగా జియో అటెండెన్స్ యాప్ ప్రకారంగానే జీతాలు చెల్లించాలని,జీతాలు బిల్లులు చేసే ముందు సంబంధిత డ్రాయింగ్ అధికారులు ఈ నెల 22లోపు జిల్లా కలెక్టర్ అనుమతిని తప్పనిసరిగా పొందాలన్నారు.ముఖ్యంగా జిల్లా వైద్యాశాఖ ,పంచాయతీరాజ్ ,డిఆర్‌డిఓ,రెవెన్యూ శాఖలలో ఎక్కువగా గైరాజరవుతున్నారని అధికారులు పరిశీలించుకోవాలని సూచించారు.ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు కార్యాలయాలకు ఆలస్యంగా వచ్చేవారు.సమయానికి ముందే వెళ్లిపోయేవారు,డివియేషన్ అయ్యే వారిపై దృష్టి సారించి అధికారులు వారిపై చర్యలు చేపట్టాలని, ఐదు రోజుల కంటే ఎక్కువ డివియేషన్ ఉన్నట్లయితే అట్టి వారిపై చర్యలు చేపట్టాలన్నా రు. మూడు రోజుల కంటే ఎక్కువగా ఆలస్యంగా వచ్చిన వారిని గైర్హాజరుగా పరిగణించాలని సూచించారు.క్షేత్రస్థాయి సిబ్బందిని సంబంధిత అధికారులు తమ అదుపులో ఉంచుకోవాలని అన్నారు.సిబ్బంది అందరూ సకాలంలో కార్యాలయాలకు హాజరైనప్పుడే ప్రజలకు మంచి సేవలో అందించడం జరుగుతుందన్నారు.కలెక్టర్ కార్యాలయంలో పని చేసే సిబ్బందికి బయోమెట్రిక్ ఆధారంగా జీతాలు చెల్లించడం జరుగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అటెండర్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఆఫీసుకు సకాలంలో హాజరు కావాలని సూచించారు.
ఎన్నికల కోడ్ ముగియగానే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలలో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని సూచించారు.ఏమైనా సందేహాలు ఉంటే తనను ముందుగానే సంప్రదించి పద్ధతి ప్రకారంగా ముందుకు వెళ్లాలని అన్నారు.జిల్లా యంత్రాంగమంతా బాగా పనిచేసే వికారాబాద్ జిల్లాను టాప్ -5లో ఉంచాలని అన్నారు.జిల్లాలోని గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల పనులు విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**కీసర,మార్చి16,ప్రభాతవార్తః**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియో గించుకొని విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు.చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు.ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు.తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు.మున్సిపల్‌లోని పలు కాలనీలలో పేద, మద్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 8 వార్డు కౌన్సిలర్ కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్లు



జాకారంలో నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేవోజీ

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 16,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల ఉపాధి హామీ నర్సరీలను గురువారం టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేవోజిలు పరిశీలించారు. మండలంలోని జాకారం తదితర గ్రామాల్లో గల నర్సరీలను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాల్లో మొక్కలు నాటేందుకు సిద్దంగ ఉండాలని అన్నారు. ప్రస్తుతం నర్సరీలలో మొక్కలు పెంచే పనులు జరు గుతున్నట్లు వారు తెలిపారు. మొక్కలకు నీడ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నీటిని పట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వనసేవక్‌లు తదితరులు పాల్గొన్నారు.

## 9ఏళ్లు గడిచిన ఒక్క నిరుపేదకు ఇళ్లు లేదు

**-బిజెపి నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి**

**షాద్‌నగర్, మార్చి 16, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరుతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 9 నెలల కాలంలోనే ప్రగతి భవన్ నిర్మాణం పూర్తి చేసుకుంది కానీ 9 ఎండ్లు గడుస్తున్న నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేకపోయిందని, వారి పాలనకు నిదర్శనంగా నిలిచిన తీరును ప్రజలు గమనించాలని బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజీపల్లి శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను బీజేపీ నాయకులు సందర్శించి ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎంతో వైభవంగా ప్రగతి భవన్ నిర్మించుకున్నా కేసీఆర్ పేద ప్రజలకు అవసరమైన డబుల్ బెడ్ రూం ఇండ్లను విస్మరించడం సిగ్గుచేటని, రెండు పర్యాయాలు గెలిచిన ఒక్కరికీ కూడ డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వలేకపోయారని, బీఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండి పడ్డారు. ఇప్పటీ వరకు నియోజకవర్గంలో హాజీపల్లి శివారులో 920, కొత్తూరులో 60, నందిగామలో 120,, దూసకల్‌లో 368, సోలీపూర్‌లో 380 ఇండ్లను నిర్మించారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 20 వేల మంది ధరఖాస్తు దారులు ఉంటే కేవలం 1848 ఇండ్లను మాత్రమే నిర్మించడం విడ్డురంగా ఉందని ఆయన మండిపడ్డారు. కట్టిన ఇండ్లు సహితం సరిగ్గ లేవని, సరైన డ్రైనేజీ లేదు, పార్కింగ్ ప్లేస్ లేదు, నాణ్యమైన పునాధి లేదని, నీటి సౌకర్యాలు లేవని ఆయన పేర్కొన్నారు. నిర్మించిన ఇండ్లను బీఆర్ఎస్ కార్యకర్తలకు, అధికార పార్టీ నాయకుల అనుచరులకు ఇవ్వడ కాకుండా అసలైన లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేపల్లి ఆశోక్‌గౌడ్, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, శ్రీను, మురళీ, వెంకటేష్, హరీష్, శ్రీనివాస్, శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు.

## రోగులకు పండ్లు పంపిణీ

యాచారం, మార్చి 16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు జయ ంతి సందర్భంగా గురువారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ యాచారం వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు ప్రొద్దుటూరు సురేందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి సోమ నరేష్ గుప్తా, కోశాధికారి విడి యాల శేఖర్ గుప్తా, తడకమళ్ల లక్ష్మణ్‌గుప్తా, వీరబొమ్మల రాజుగుప్త, కొండ నరేష్ గుప్తా, గుద్దేటి ప్రవీణ్ గుప్త, నల్ల నరసింహ గుప్త పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**దోమ.మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన గూని పెంటయ్య అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ శరత్ కుమార్ రెడ్డి మృతుని కుటుంబానికి ఆదుకునేందుకు తన వంతు సహాయం చెసేందుకు కదలి వచ్చారు. తాను అందుబాటులో లేనందున తన అనుచరుల ద్వారా సహాయం అందజేస్తున్నారు. గురువారం నాడుతన అనుచరులను పంపించి మృతుని కుటుంబసభ్యులను పరమార్శించారు. కుటుంబ అవసరాల కోసం తక్షణ సహాయంగా మృతుని కుమారుడు గూని అనంతయ్యకు 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అజయ్ కుమార్‌రెడ్డి, ఓబిసి మోర్చా మండల అద్యక్షులు నర్సిములు, రాజు, మండల ప్రదాన కార్యదర్శి మల్లేశం, యాదయ్య, కార్యకర్తలు దస్తయ్య, శ్రీనుగౌడ్, శేఖర్, వెంకటయ్య, రాయ్య, పాల్గోన్నారు.

## బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి16, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఈసరి రాములు అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోలా యాదగిరి, పుట్ట నాగరాజు, ఈసరి శ్రీకాంత్, పుట్ట శివ, బోలా శ్రీనివాస్, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యుల నూనె రాఘవేందర్, భరత్, యాదయ్య, పోతుగంటి విజయ్, బోల్గమ్ శివ, పాల్గొన్నారు.

## కొర్రెముల గ్రామస్తులకు సాయం అందజేత

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 16, ప్రభాత వార్త:** కొర్రెముల పంచాయతీలో ఇటీవల మృతి చెందిన ముగ్గురి కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు తరపున ఐదేసి వేల రూపాయల చొప్పున 15 వేల రూపాయల నగదు గురువారం పంపిణీ చేసినట్లు సర్పంచ్ ఓ. వెంకటేశ్ గౌడ్ తెలిపారు. గ్రామంలో బి. అశోక్, బి. ఎల్లమ్మ, ఎం. నర్సమ్మలు మృతి చెందగా మంత్రి మల్లారెడ్డి ఒక్కొక్కరికి తన ట్రస్టు తరపున ఐదు వేల రూపాయల చొప్పున అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## స్నేహితునికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేత

యాచారం, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలోని అయ్యావారి గూడెం గ్రామానికి చెందిన కందికంటి గణేష్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలవడంతో విషయం తెలుసుకున్న 2003-04 సంవత్సరంలో నందివనపర్తి గ్రామంలో పదవ తరగతి పూర్తి చేసిన అతని బాల్య స్నేహితులు గురువారం గణేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్థిక సహాయం చేసిన స్నేహి తులకు గణేష్, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

## సేవే లక్ష్యంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ : జడ్పీటిసి ఉప్పల వెంకటేష్

**కడ్తాల,మార్చి 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ ఆవరణలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. డాక్టర్ ఉప్పల అఖిల్ సారథ్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఉప్పల చారిటుబుల్ ట్రస్టు ద్వారా విద్య, వైద్యంతో పాటు నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని వివరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న 315మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపిలు కమ్లినాయక్, తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోపాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, నాయకులు గంప శ్రీనివాస్, సత్యం, మాలె మల్లేష్‌గౌడ్, మహేష్, తిరుపతి, రాజు, రవి, విజయ్, కృష్ణ, నరేష్, ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న స్వామిజీపై కేసు నమోదు

### -కుల్కచర్ల ఎస్ఐ గిరి...

**కుల్కచర్ల మార్చి16,ప్రభాతవార్త;** ఎలాంటి డాక్యుమెంట్లు,ష్యూరిటీలు,వడ్డీలు లేకుండా 10లక్షల వరకు రుణాలు ఇస్తానని ప్రజలను మోసం చేస్తున్న స్వామిజీపై కేసు నమోదు చేశామని కుల్కచర్ల ఎస్ఐ గిరి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం జాకారం హరికృష్ణ (రుద్ర స్వామి) కుల్కచర్ల మండల సమీపంలోని చాపలగూడెం గ్రామంలో ఒక చెట్టుకింద కూర్చుని లక్ష రూపాయలు కావలసిన వారు 20,వేల రూపాయలు 50వేలు కావలసిన వారు లక్ష రూపాయలు కావలసిన వారు 200000 రూపాయలు ముందుగా చెల్లించాలని ప్రచారం నిర్వహించాడు.డబ్బులు అవసరం ఉన్నవారు ఆశతో స్వామీజికి 1,55,000 డబ్బులు అందజేశామని తిరిగి ఇప్పించాలని పిర్యాదు రాగా స్వామీజిపై క్రైం నంబరు 42బై23 ఐపిసి సెక్షన్ 420 కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఇంకెవరైనా భాదితులు ఉన్నచో శుక్రవారం ఉదయం 10గంటలకు కుల్కచర్ల పిఎస్‌కు రావాలని ఎస్ఐ సూచించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి స్వామిజీల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎక్కువ డబ్బులు ఆశ చూపించి ఉన్న డబ్బులను తీసుకుని పరారవుతారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.











































## విద్యార్థి ప్రజ్ఞను సన్మానించిన ఎమ్మెల్యే



**పరిగి మార్చి16,ప్రభాతవార్త :**
పరిగి మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన ఫిరంగి వెంకట్ రెడ్డి కుమార్తె ఫిరంగి ప్రజ్ఞ ఆలిండియా నీట్ పీజీ పోటి పరీక్షల్లో 527 ర్యాంక్ సాధించిన సందర్భంగా గురువారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రజ్ఞను ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలుపుతూ ఇక ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ప్రదీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వెంకటయ్య, పాండు, రహీం, జబ్బర్, తేజస్, భయ్యా శీను, భయ్యా వెంకటయ్య, కొత్తూరు శీను, మారుతి, సింహ, రామ్ రెడ్డి, బీఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షుడు ,మైనార్టీ ప్రెసిడెంట్ హాజీ తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు ఆర్థిక సహాయం

పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన సేరి రంగారెడ్డి మానెమ్మ దంపతుల గృహ నిర్మాణానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఎంపిపి అరవింద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే కంటి వెలుగు పథకం చారిత్రాత్మకం



కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రారంబిస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, మార్చి 16, ప్రభాతవార్త:**
సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం దేశంలోనే చారిత్రాత్మకమని సర్పంచ్ ఆర్.శ్రావన్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో కంటి వెలుగు పథకాన్ని యంపిటిసి యాలటి శ్రీనివాస్‌తో కలిసి సర్పంచ్ ఆర్.శ్రావన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.శ్రావన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కంటి వెలుగు పథకం బరోసా కల్పిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా కంటి వెలుగు సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి వెలుగు శిబిరంతో కంటి పరిక్షలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వార్డు మెంబర్లు కిరణ్, శ్రీనివాస్, నాయకులు వెంకటయ్య, ఇబ్రాహీం, యువకులు సాయులు, ప్రసాద్, నాగేందర్, గ్రామస్థులు ఆనందం, రాములు, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి కొంగర యాదగిరి

**యాచారం, మార్చి 16 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి ఉన్నత పదవులు అనుభవించి నేడు సాధారణ వ్యక్తిలా జీవిస్తున్నాడు. ఆయన కుంచ పడితే బొమ్మ దిగాల్సిందే అంటున్నారు. పుట్టి పెరిగింది గ్రామీణ ప్రాంతమైనా ఆయన హైద్రాబాద్‌లో ఎంతగానో చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎన్నో బహుమతులు పొందారు. మండలంలోని నందివనపర్తి మేజర్ గ్రామపంచాయితీ. దళిత సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న గ్రామంలో, దళితులను చైతన్యపరచడంలో యాదగిరి ఎంతగానో కృషి చేశారు. అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులుగా ఆయన ఎంతగానో పేరుగాంచారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అనేది ఆయనను చూసి నేర్చుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఎంపిటిసిగా ఆయన గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తాం

**-ఏఐసిసి సభ్యులు ఎం.రమేష్ మహరాజ్**



**తాండూరు టౌన్ మార్చి16,ప్రబాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తాండూరు ఇంచార్జి ఎం.రమేష్ మహారాజ్ పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ఏఐసిసి మెంబర్ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు తండూరు ఇంచార్జీ ఎం. రమేష్ మహారాజ్ కార్యకర్తల సమక్షంలో హాత్ సే హాత్ జోడో యాత్రను తాండూరు టౌన్‌లోని నాగేశ్వర గుడి, మొచి గల్లి, పాత కూరగాయల మార్కెట్, గంజ్ ప్రాంతాలలో కొనసాగిస్తూ, ప్రజలంతో మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రజల సమస్యలను తెలుకుంటూ కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ యాత్రను సాగించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంట్ బిల్లులు మోత మోదుతుందని, సిలిండర్ ధర ఆకాశానంటిందని నిత్యవసర సరుకులు అందడం లేదని పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును రమేష్ మహారాజ్‌తో వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మహరాజ్ మాట్లాడుతూ....నిరుపేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ ,ఉత్తమ్ చంద్, జనార్ధన్ రెడ్డి ,నర్సింలు, నర్స రెడినడ, తాండూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలీమ్ ,టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్, కావలి సంతోష్ కుమార్, నాగేష్, మల్లికార్జున్ ,పి బసవరాజ్, సర్ధార్ ఖాన్, రాము నాయక్, మెకానిక్ రాజు, మాజీ కౌన్సిలర్ రవి, బతుల బీమ్ శంకర్, బతుల వెంకటేష్, తాండూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ హబీబ్, తాండూరు టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు రాము, ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

**-పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి**



రాజు కుటుంబసభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**కుల్కచర్ల మార్చి16,ప్రభాతవార్త;**
కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పరిగి శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని కామునిపల్లి గ్రామానికి చెందిన ఎరం రాజు బిఆర్ఎస్ పార్టి క్రియాశీల సబ్యత్వం తీసుకుని ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించడంతో పార్టి సభ్యత్వం ద్వార వచ్చిన 2లక్షల రూపాయల చెక్కును ఆయన కుటుంబ సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబాలకు పార్టి ఇన్సూరెన్స్ చెక్కులు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. కార్యకర్తలు చనిపోతే 2లక్షల రూపాయలు అందజేస్తున్న ఏకైక పార్టి బిఆర్ఎస్ పార్టి అని తెలిపారు. పార్టి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునేది కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టి అని కార్యకర్తలు ఎప్పుడూ అధైర్యపడొద్దని పనిచేసే కార్యకర్తలకు పార్టి సహకారాలు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్, జడ్పిటిసి రాందాస్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షుడు కెబి రాజు, మండల పార్టి అద్యక్షుడు శేరి రాంరెడ్డి, ప్రదాన కార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, ఎంపిటిసి చందన బాల్‌రెడ్డి, వివిద గ్రామాల ఎంపిటిసిలు, కుల్కచర్ల సర్పంచుల సంగం అద్యక్షుడు జటావత్ శంకర్ నాయక్, మాజి ఎంపిపి రాజప్ప, వివిద గ్రామాల సర్పంచులు, గ్రామ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన దామగుండం రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**పూడూరు, మార్చి 16, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రం సమీపంలోని శ్రీ దామగుండం రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం అఖండ దీపారాధన, ద్వజారోహణము కార్యక్రమాలతో ప్రారంభం కాగా, పూడూరు గ్రామానికి చెందిన భక్తులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి సమయంలో వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలను ఆలాపించారు. శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండము, రుద్రాభిషేకము, సాయంత్రం 6 గంటలకు శ్రీ పార్వతీ రామలింగేశ్వర కళ్యాణోత్సవము, రాత్రి 10 గంటలకు రథోత్సవము కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షులు అత్తెల్లి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ పట్లోళ్ల నవ్యా నర్సింహ్మారెడ్డిలు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు బిల్వాపుష్పార్చన, రాత్రి 9 గంటలకు దోపోత్సవము, ఆదివారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము, సహస్ర పుష్పార్చన, సోమవారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము, 10 గంటల 30 నిమిషాలకు చక్రతీర్థము కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



పూడూరు నుండి దామగుండానికి స్వామివారిని పల్లకిసేవ తీస్తున్న భక్తులు







